# ఆదికాండము 3 వ అధ్యాయము

## సర్పముచేత మోసగింపబడిన స్త్రీ

1 దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో – ఇది నిజమా? ఈ
తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను. 2 అందుకు స్త్రీ–ఈ తోట చెట్ల ఫలములను
మేము తినవచ్చును; 3 అయితే తోట మధ్యనున్నచెట్టు ఫలములను గూర్చి దేవుడు– మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు,
వాటిని ముట్టకూడ దనియు చెప్పెనని సర్పముతో అనెను. 4 అందుకు సర్పము–మీరు చావనే చావరు; 5 ఏలయనగా మీరు వాటిని
తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవల ఉందురనియు దేవునికి తెలియునని
స్త్రీతో చెప్పగా 6 స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట
చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడా తినెను;

**Genesis 3.** ***The serpent deceives Eve.*** 3:1 Now the serpent was more subtil than any beast of the field which the LORD God had made. And he said unto the woman, Yea, hath God said, Ye shall not eat of every tree of the garden? 3:2 And the woman said unto the serpent, We may eat of the fruit of the trees of the garden: 3:3 But of the fruit of the tree which *is* in the midst of the garden, God hath said, Ye shall not eat of it, neither shall ye touch it, lest ye die. 3:4 And the serpent said unto the woman, Ye shall not surely die: 3:5 For God doth know that in the day ye eat thereof, then your eyes shall be opened, and ye shall be as gods, knowing good and evil. 3:6 And when the woman saw that the tree *was* good for food, and that it *was* pleasant to the eyes, and a tree to be desired to make *one* wise, she took of the fruit thereof, and did eat, and gave also unto her husband with her; and he did eat.

## ఆజ్ఞాతిక్రమము– నరుని పతనము

7అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను
చేసికొనిరి. 8చల్లపూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమునువిని, దేవుడైన యెహోవా
ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగుకొనగా 9దేవుడైన యెహోవా ఆదామును పిలిచి, నీవు ఎక్కడ ఉన్నావనెను. 10అందుకతడు –
నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటినిగనుక భయపడి దాగుకొంటిననెను. 11అందుకాయన–నీవు దిగంబరివని
నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివా? అని అడిగెను. 12అందుకు ఆదాము–
నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నా కియ్యగా నేను తింటిననెను. 13అప్పుడుదేవుడైన యెహోవా స్త్రీతో
–నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ–సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను. 14అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు
దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు
దినములన్నియు మన్ను తిందువు. 15 మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదను.
అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను. 16 ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను
నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను.
17ఆయన ఆదాముతో – నీవు నీ భార్యమాట విని –తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల
శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు; 18 అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను
నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు; 19నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు;
ఏలయనగా నేలనుండి నీవుతీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను. 20 ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు
పెట్టెను, ఏలయనగా ఆమె జీవముగల ప్రతి వానికిని తల్లి.

***Adam and Eve transgress the Divine command, and fall into sin.*** 3:7 And the eyes of them both were opened, and they knew that they *were* naked; and they sewed fig leaves together, and made themselves aprons. 3:8 And they heard the voice of the LORD God walking in the garden in the cool of the day: and Adam and his wife hid themselves from the presence of the LORD God amongst the trees of the garden. 3:9 And the LORD God called unto Adam, and said unto him, Where *art* thou? 3:10 And he said, I heard thy voice in the garden, and I was afraid, because I *was* naked; and I hid myself. 3:11 And he said, Who told thee that thou *wast* naked? Hast thou eaten of the tree, whereof I commanded thee that thou shouldest not eat? 3:12 And the man said, The woman whom thou gavest *to be* with me, she gave me of the tree, and I did eat. 3:13 And the LORD God said unto the woman, What *is* this *that* thou hast done? And the woman said, The serpent beguiled me, and I did eat. 3:14 And the LORD God said unto the serpent, Because thou hast done this, thou *art* cursed above all cattle, and above every beast of the field; upon thy belly shalt thou go, and dust shalt thou eat all the days of thy life: 3:15 And I will put enmity between thee and the woman, and between thy seed and her seed; it shall bruise thy head, and thou shalt bruise his heel. 3:16 Unto the

woman he said, I will greatly multiply thy sorrow and thy conception; in sorrow thou shalt bring forth children; and thy desire
*shall be* to thy husband, and he shall rule over thee. 3:17 And unto Adam he said, Because thou hast hearkened unto the voice of
thy wife, and hast eaten of the tree, of which I commanded thee, saying, Thou shalt not eat of it: cursed *is* the ground for thy sake;
in sorrow shalt thou eat *of* it all the days of thy life; 3:18 Thorns also and thistles shall it bring forth to thee; and thou shalt eat the
herb of the field; 3:19 In the sweat of thy face shalt thou eat bread, till thou return unto the ground; for out of it wast thou taken:
for dust thou *art,* and unto dust shalt thou return. 3:20 And Adam called his wife's name Eve; because she was the mother of all
living.

## ఆదాము హవ్వలకు వన బహిష్కరణ

21 దేవుడైన యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడిగించెను. 22అప్పుడు దేవుడైన
యెహోవా- ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి
జీవ వృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించునేమో అని 23దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని
సేద్యపరచుటకు ఏదెను తోటలోనుండి అతని పంపివేసెను. 24అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున
కెరూబులను, జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.

***Adam and Eve are driven out from paradise.*** 3:21 Unto Adam also and to his wife did the LORD God make
coats of skins, and clothed them. 3:22 And the LORD God said, Behold, the man is become as one of us, to know good and evil:
and now, lest he put forth his hand, and take also of the tree of life, and eat, and live for ever: 3:23 Therefore the LORD God sent
him forth from the garden of Eden, to till the ground from whence he was taken. 3:24 So he drove out the man; and he placed at
the east of the garden of Eden Cherubim, and a flaming sword which turned every way, to keep the way of the tree of life.